

2లో

# గుండె పోటు తో హోమ్ గార్డ్ మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 31 ఆదివారం సంపుటి : 27 సంచిక : 287

# వైపాలెంలో ఏం జరుగుతుంది ?

- వైయస్ఆర్సీపీ అభ్యర్థి ఎవరు?
- కృషి చేస్తున్న అజితారావు!
- ఖరారు అయిందంటున్న చంద్రశేఖర్!!





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరు అనేది అర్థం కాక వైయస్సార్సీపి శ్రేణులు తలలు పట్టు కుంటున్నాయి. మరోకసారి మంత్రి సురేష్ కు పగ్గాలు అప్పగించాలని ఒకవైపు కొందరు నిజమైన వైకాపా శ్రేణులు కోరుకుంటున్న నేపథ్యం లో అధిష్టాన నిర్ణయం మాత్రం వేరుగా ఉండటంతో తమకు గతంలో పరిచయమైన అభ్యర్థిని తమకు ఎంపిక చేయాలని మరోవైపు కొందరు శ్రేణులు కోరుకుంటున్నాయి. ఎప్పుడు చూసినా ఎర్రగొండపాలెం నియోజకవర్గం చరిత్రలో నిలవవలసిందే. మరో పులివెందుల లా పేరుగాంచిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఆ పార్టీ తరపున బరిలో నిలిచిన ప్రతి అభ్యర్థిని ఆదరించిన ఘనత నియోజకవర్గ ప్రజలకు మాత్రమే దక్కుతుంది. నాటి కాంగ్రెస్ నుండి నేటి వైఎస్ఆర్సిపి వరకు దివంగత వైయస్సార్ కు అనుకూలంగా ఉన్న ప్రతి ఒక్కరిని ఆదరించినఘనత ఈ ప్రాంత ప్రజలకు మాత్రమే దక్కుతుంది. నేటికి సైతం వారు అదే క్రమంలో ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వైయస్ ఆర్సీపీ తరఫున బరిలో నిలిచే అభ్యర్థులు గతంలో భారీ స్థాయిలో ఉన్నా ,ప్రస్తుతం ఎంపిక ఒక కొలిక్కి వచ్చింది అనే వార్తలు వినపడుతున్నాయి. బరిలో కేవలం ఇరువురు అభ్యర్థుల పేర్లు మాత్రమే నియోజ కవర్గంలో వినపడుతున్నాయి. ముందుగా రాష్ట్ర,జిల్లా అధిష్టానం ప్రతిపాదించిన తాడిపత్రి చంద్రశేఖర్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. కొద్ది రోజులలోనే ఆయన వైపాలెం అభ్యర్థిగా బరిలో నిలుస్తారని వార్తలు వినపడుతున్న నేపథ్యంలో మరోవైపు బూదాల అజితారావు పేరు ప్రముఖంగానే వినిపించ డం విశేషం. భూదాల అజితారావు విషయానికొస్తే గతంలో ల ఆమె రెండు మార్లు ప్రతిపక్ష పార్టీలో నిలబడి ఓటమి చెంది ఉంది. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఆమెకు పూర్తిస్థాయిలో బలం ఉన్న మాట మాత్రం వాస్తవం. రాజకీయాలలో పార్టీలతో పనిలేదని ప్రస్తుతం ఆమె ఏ పార్టీ తరఫున బరిలో నిలిచిన ఆమె గెలుపు మాత్రం సాధ్యమని ఇరు పార్టీలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు బహిరంగంగానే తెలియజేయడం నిజంగా విశేషంగానే కనిపిస్తుంది. గతంలో ప్రతిపక్ష పార్టీలో అభ్యర్థిగా నిలిచిన కూడా ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన మెజార్టీ వర్గాలు సైతం ఆమెకు అభ్యర్థిస్తాన్ని కల్పిస్తే గెలిపించడం

2లో

# మంత్రి సురేష్ ఇంటి లోకి దూసుకెళ్లిన అంగన్వాడీలు

- మంత్రి ఇంటి వద్ద వద్ద ఉద్రిక్తత



2లో



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురంలో మంత్రి సురేష్ ఇంటి వద్ద సుమారు 5గంటల పాటు అంగన్వాడీ కార్యకర్తలు మహా ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా

---

# టిడిపిలో చేరుతున్నామనే ప్రచారం అవాస్తవం



- వైస్ చైర్మన్ లు రామకృష్ణ, దీపిక

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ లు టిడిపిలో చేరబోతున్నారు అని వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని గిద్దలూరు నగరపంచాయతీ వైస్ చైర్మన్ లు ఆర్ది రామకృ ష్ణ ,కాతా దీపికా స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో తమతో పాటు మరో ఐదుగురు కౌన్సిలర్లు టిడిపి లో చేరుతున్నారని వైరల్ చేస్తున్నారని,అది నిజం కాదని అన్నారు. తాము ఏ పార్టీలో చేరడం లేదని శని వారం ఆర్ది రామకృష్ణ, కాతా దీపికా, కౌన్సిలర్లు వివరణ ఇచ్చారు. ఎవరు కూడా అసత్యాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని,అలా ఎవరైనా అసత్యాలు ప్రచారం చేస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సింహవాహన

## ప్రతిష్టా మహోత్సవంలో ముత్తుముల



అగ్ని న్యూస్, కంభం: మండలంలోని రావిపాడు గ్రామం లోని శ్రీ భువనేశ్వరి దేవి ఆలయ ఆవరణలో నూతనం గా ఏర్పాటు చేసిన సింహ వాహనం ప్రతిష్ఠ మహోత్స వ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుము ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.స్వామి వార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థాని కటీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో

## బూదాల దంపతులు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:ప్రముఖ శైవక్షేత్రం శ్రీశై ల మహాక్షేత్రంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను శనివారం బూదాల అజితారావు, కోటేశ్వ రరావు దంపతులు దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చి న వారికి ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుం భ స్వాగతం పలికారు. దర్శన అనంతరం శ్రీ స్వామి, అ మ్మవార్ల ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

# గుండె పోటు తో హెూమ్ గార్డ్ మృతి

అగ్ని న్యూస్,మార్కాపురం:పెద్దారవీడు పోలీస్ స్టేషన్ లో హెూం గార్డ్ గా పనిచేస్తున్న తిరుపతిరెడ్డి గుండె పోటుతో మృ తి చెందాడు.స్థానిక ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షల విధుల్లో ఉండగా గుండెపోటుకు గురయ్యారు.ఒంగోలు వైద్య శాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందారు. హెూంగార్డ్ మృతి పట్ల మార్కాపురం డియస్పి వీర రాఘవరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.యర్రగొండపాలెం సిఐ ము రళీ కృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు .

# వైపాలెంలో ఏం జరుగుతుంది ?

గెలుపొందడం ఖాయమని అంటున్నారు. తెదేపా అభ్యర్థి ఖరారు కావడంతో వైయస్సార్సీపీలో నూతన అభ్యర్థి కన్నా కూడా స్థానికంగా ఐదుమండలాల్లోని ప్రజలకు సుపరిచితురాలు అయిన అభ్యర్థిని ఎంపిక చేస్తే ఆ పార్టీలో ఆమె గెలు పొందడం ఖాయమని వైఎస్ఆర్సిపి వర్గాలుతెలియజేస్తున్నాయి. నూతనంగా ఒక వ్యక్తిని నియోజకవర్గంలో పరిచయ కార్యక్రమాలు చేసుకునే సమయంలోనే కాలయాపన జరుగుతుందని నియోజకవర్గంలో అందరికీ తెలిసిన అభ్యర్థిని ఏర్పాటు చేస్తే ఇరు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు మద్దతు తెలపడం ఖాయం అంటూ వారు చర్చించుకోవ డం విశేషం. మొత్తం మీద ఎర్రగొండపాలెం లో నూతన అభ్యర్థి ఎంపిక అధిష్టానానికి కత్తి మీద సాములవలె మారింది అభ్యర్థి ఎంపిక పూర్తిస్థాయిలో ఖరారు అయిందని ఒకరి పేరు ప్రముఖంగా వినిపిస్తున్న కూడా, ఈ ప్రాంతంలో ప్రజల కు తెలిసిన అభ్యర్థి ని బరిలో నిలిపితే ఆ పార్టీకి మైలేజీ పెరగడం ఖాయమని మెజారిటీ వర్గాలు అంటున్నాయి. మరి జిల్లా అధిష్టానం నిర్ణయం మేరకు అభ్యర్థిని నిలుపుతారా లేకగెలుపు అవకాశాలు అధికంగా ఉన్న అభ్యర్థిని బరి లో నిలుపుతారా వేచి చూడాలి.

## మంత్రి సురేష్ ఇంటి లోకి దూసుకెళ్లిన అంగన్వాడీలు

ఆందోళన చేస్తుంటే మంత్రులు కొందరు మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడటం పై అంగన్వాడీలు విరుచుకుపడ్డా రు.శనివారం అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంత్రి సురేష్ ఇంటి వద్దకు చేరుకున్నారు.అక్కడే మహిళలు తా ము వెంట తెచ్చుకున్న భోజనం పూర్తి చేశారు. కార్యకర్తలు మంత్రి ఇంటి లోపల కు వెళ్ళకుండా వారికి కాపలాగా పో లీస్ యంత్రాంగం మొహరించింది.చివరికి సహనం కోల్పోయిన అంగన్వాడీలు, మంత్రి ఇంటి గేట్లు బద్దలు కొట్టి లోప లికి చొచ్చుకుపోయి ఇంటి ఆవరణలో బైఠాయించారు. ఈ హఠాత్ పరిణామం తో పోలీసులు నివ్వెరపోయారు. దీంతో పోలీసులు, అంగన్వాడీలకు మధ్య తోపులాట జరిగింది.దీనితో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.చివరి కి డిఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ ఆవుల వెంకటేశ్వర్లు జోక్యం చేసుకుని, కార్యకర్తలను శాంతింప చేశారు. డియస్పి సూ చనలతో అంగన్వాడీ కార్యకర్తలు,మంత్రి వ్యక్తిగత సహాయకునికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసి అక్కడి నుంచి వెనుతిరిగారు.



# నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు

- డిఎస్పీ వీర రాఘవరెడ్డి హెచ్చరిక

అగ్ని న్యూస్,మార్కాపురం: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పీ వీర రాఘవరెడ్డి హెచ్చరించారు.శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు జాగ్రత్తగా సుఖ,సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు.31వ తేదీ రాత్రి మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జ రుగుతుందని హెచ్చరించారు. బైకుల సైలెన్సర్లు తీసి అధిక శబ్దం చేస్తూ వాహనాలు నడిపినట్లయితే, ఆ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇంజనీరింగ్ కళాశాల యజమానులు, వారి విద్యార్థులను నూ తన సంవత్సర వేడుకలను వారి హాస్టల్లోనే జరుపుకునే ఏర్పాట్లు చేసుకోవాలని, బయటకు వచ్చి అత్యుత్సాహం ప్రదర్శి స్తే కళాశాలల విద్యార్థులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని విద్యార్థులకు తె లియజేసి జాగ్రత్తగా ఉండేలా చూడాలని సూచించారు.31వ తేదీన బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్ణయించిన మేరకేతె రవాలని అలా కాకుండా ఎవరైనా నిబంధనలను అధిగమిస్తే ఆ రెస్టారెంట్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుంద ని పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచి అందరూ నడుచుకోవాలని ఆయన సూచించారు.ఈ విలేకరుల సమావే శంలో డిఎస్పీ తో పాటు శిక్షణ డిఎస్పి శహబాజ్, సీఐ ఆవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బి జె పి బలోపేతానికి కృషి చేయాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: బి జె పి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి కోరారు. శనివారం మార్కాపురం లోని బిజెపి ఆఫీసులో బిజెపి అసెంబ్లీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి శివారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం అసెంబ్లీ స్థాయిలో బూత్ కమిటీలు ఇప్పటి వరకు 50 శాతం పూర్తి అయిందని, మిగతావి కూడా త్వరలో పూర్తి చేయాలని ఆయన కోరారు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పార్లమెంటు జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల కమిటీలు, టౌన్ కమిటీలు అన్ని త్వరలో పూర్తి చేయాలని, మహిళా కమిటీలు,వివిధ విభాగాల కమిటీలు కూడా పూర్తిచేసి ముందుకెళ్లాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకట రమణారావు, మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రామచంద్ర, రూరల్ అధ్యక్షులు సైకం శివప్రసాద్ రెడ్డి, కొనకనమిట్ల మండల అధ్యక్షులు శ్రీనివాసరావు,అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలకు ఆంక్షలు

అగ్ని న్యూస్, అర్థవీడు: మండల ప్రజలందరికీ ఎస్ఐ నాగమల్లేశ్వర రావు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరానికి సుఖ సంతోషాలతో స్వాగతం పలకాలని, రెస్టారెంట్లు, బార్లు ,పోలీసులు విధించిన ఆంక్షలను అనుసరించి నడపాలని, నిబంధనలు అదిగమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసేసి ప్రజలకు ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అర్ధవీడు మండల ప్రజలకి స్పష్టం చేశారు.



## నిత్యం ప్రజా సమస్యల గురించే నిత్యం ప్రజల్లోనే....

### సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ ...

అగ్ని న్యూస్, పెద్దారవీడు: గ్రామ ప్రజల సమస్యలను నిత్యం తెలుసుకుంటూ ప్రజలలో ఒక్కటై నిలబడుతూ ప్రజల సమస్యలను తీరుస్తున్న వ్యక్తి పెద్దారవీడు సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ అని ప్రజలు అంటున్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా.. ప్రజల కోసం ముందుకు వచ్చి సమస్యనుతీరుస్తానని ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రజలకు కష్టం వచ్చిందని తెలిస్తే మన, మందితేడా లేకుండా ప్రజల కోసమే పని చేస్తారని,అను నిత్యం గ్రామ సచివాలయ పరిధిలోనీ సమస్యలు పరిష్కరిస్తు, గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పెద్దారవీడు మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గురుకుల పాఠశాల రహదారి చిల్లచెట్లతో అధ్వానంగా తయారైంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్యను స్థానిక సర్పంచి దుగ్గెం చెన్నమ్మ దృష్టికి తీసుకొని రావడంతో, వెంటనే స్పందించి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదేశాల మేరకు రహదారి ఇరువైపులా ఉన్నటువంటి చిల్లచెట్లను తొలగించడం జరిగింది. పెద్దారవీడు మండల విభజన విభాగ యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్, పెద్దారవీడు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రహదారి వద్దకు వెళ్లి విద్యార్థులకు, రైతులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో రహదారిని జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు చెత్తాచెదారం రోడ్డుకు ఇరువైపులా వేస్తున్నారని పంచాయతీ కార్యదర్శికి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు .ఎక్కడైనా దూర ప్రాంతంలో ఉన్నటువంటి గుంతలలో చెత్తను వేసుకోవాలని దీంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోగాల బారిన పడకుండా ఉండొచ్చని ఆయన సూచించారు. పెద్దారవీడు గ్రామ ప్రజలు సర్పంచికి అభినందనలు తెలిపారు.




## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

అగ్ని న్యూస్, గిద్దలూరు: అక్రమంగా మద్యం తరలించిన,అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ప్రజలను ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. పట్టణంలో శనివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఐ మహేష్ అదుపులోకి తీసుకొని ,ఆ వ్యక్తి వద్ద నుండి 70(180ఎం.ఎల్) మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. గిద్దలూరు నుంచి అంబవరం గ్రామానికి ఈ మద్యం బాటిల్లను తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్ఐ మహేష్ వెల్లడించారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులకు మంజూరు అయిన రూ.12 లక్షల 21 వెయ్యి రూపాయల చెక్కులను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పంపిణీ చేశారు. శనివారం మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో బాధితులకు ఎమ్మెల్యే అన్నా చెక్కులు పంపిణీ చేశారు. అర్ధవీడు మండలం యాచవరం గ్రామానికి చెందిన పి రమేష్ కు రూ.3 లక్షలు, చిన్న కందుకూరు కు వల్లెల వెంకట రామిరెడ్డికి రూ.4 లక్షలు, రాచర్ల కు చెందిన కె. రామిరెడ్డి కి రూ.16 వేలు, ఆకవీడుకు చెందిన లక్ష్మణాచారి కి రూ1.20 లక్షలు, కొమరోలు మండలం పుల్లారెడ్డి పల్లి కి చెందిన సర్ణు జయరామిరెడ్డి రూ.3 లక్షలు గిద్దలూరు మండలం సురేపల్లి గ్రామానికి చెందిన గోంటూ పెద్ద సుబ్బారెడ్డి కి రూ.85 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అన్నా అందచేశారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్య మంత్రి జగనన్న కు, ఎమ్మెల్యే అన్నా కు కృతజ్ఞతలు తెలిపారు.



## వృద్ధురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**- ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి డిమాండ్**

అగ్ని న్యూస్,మార్కాపురం:మద్యం మత్తుతో కన్ను మిన్ను కానక 65 సంవత్సరాల వృద్ధురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డ నిందితుడు కమల్ నాద్ ను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. మార్కాపురం మండలం రాయవరం కి చెందిన వృద్ధురాలిపై గురువారం అర్ధరాత్రి స్థానికంగా నివసించే యువకుడు అత్యంత అమానుషంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత వృద్ధురాలిని, శనివారం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆ అగంతకుడు క్రూరమైన చర్యలకు ఆ వృద్ధ మహిళ ఒళ్లంతా గాయాలయ్యాయని తెలిపారు. మద్యం మత్తులో ఎలా ప్రవర్తిస్తున్నాడో కూడా తెలియకుండా అత్యంత క్రూరంగా వాడి ప్రవర్తన సాగిందని బాధితురాలు ఆవేదనతో తమకు చెప్పారని అన్నారు. నిందితున్ని పోలీసులు వెంటనే అరెస్టు చేయటం మంచి విషయమైనా, కఠిన శిక్షలు పడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఇటువంటి ఘటనలు పదేపదే జరగటానికి కారణమైన మద్యపానాన్ని, మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యంతో పాటు ఈ కాలంలో మత్తు పదార్థాల వినియోగం కూడా విపరీతంగా పెరిగిందని, ఇవి మహిళలపై అరాచకాలు, అత్యాచారాలు, హింస పెరిగేందుకు దారి తీస్తున్నాయని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని మద్యం, మత్తు పదార్థాల నిషేధానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అత్యాచారానికి గురైన మహిళ వితంతువు అని ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ మీదనే ఆధారపడి జీవిస్తున్నదని తెలిపారు.ఆమెకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మార్కాపురం పట్టణ కార్యదర్శి డి.శారా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాల నాగయ్య,ఐద్వా నాయకులు పి. దేవమణి కె.బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.






## గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలని వినతి

అగ్ని న్యూస్,మార్కాపురం: గొర్రెల కాపరులకు స్థానికంగా మేత నీళ్లు సౌకర్యం కల్పించి వలసలు నివారించాలని మేకల, గొర్రెల కాపరులు కోరారు. మార్కాపురం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పశుసంవర్ధక శాఖ సూపర్డెంట్ ఎన్. హనుమంతరావు ద్వారా పశుసంవర్ధకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచితంగా దానా సప్లై చేయాలని, ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించాలని, అందుకుగాను ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని, పశు బీమా పథకాన్ని పునరుద్ధరించి పెండింగ్ ఉన్న పశు నష్టపరిహారం నిధులు వెంటనే రిలీజ్ చేయాలని 50 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు గుమ్మా బాలనాగయ్య, మార్కాపురం మండల కార్యదర్శి నక్క గంగరాజు,అధ్యక్షులు సంపతి శ్రీనివాసరావు, పెద్దారవీడు మండల కమిటీ కన్వీనర్ బొమ్మనబోయిన శివయ్య కమిటీ నాయకులు గోసున్నయ్య, బాలయ్య మర్రి వెంకటేశ్వర్లు, వేమవరపు అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించి చేయూతనిచ్చి ఆదుకోవాలి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:ప్రతి ఒక్కరూ దివ్యాంగులను ఆదరించాలని , వారికి చేయూతనిచ్చి ఆదుకోవాలని యర్రగొండపాలెం కస్తూరిభా బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ సాదం తిరుమలదేవి కోరారు. శనివారం తన జన్మదినం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని సాన్ జో సేవాలాయ మానసిక వికలాంగుల ఆశ్రమం లోని మానసిక వికలాంగులకు 7వేల రూపాయల విలువైన స్వెట్టర్లను (చలికోట్లు ) 21 మందికి తన స్వహస్తాలతో ధరింప జేశారు.మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమల దేవి మాట్లాడుతూ మానసిక వికలాంగుల మధ్య తన జన్మదిన వేడుకలను జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరూ మానసిక వికలాంగులకుమానవతా దృక్పధంతో సహాయ, సహకారాలు అందించి వారిని ఆదరించాలని, వారి పట్ల వివక్షత చూపరాదని తెలిపారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య,నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య,కేజీబీవీ జువాలజి లెక్చరర్ అంజలి, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హద్దులు మీరొద్దు .... అతిగా ప్రవర్తించొద్దు






## - ఎస్ఐ వెంకటసైదులు

అగ్ని న్యూస్, పొదిలి:
సుఖసంతోషాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని హద్దులు మీరొద్దని,అతిగా ప్రవర్తించొద్దని ఎస్సై వెంకట సైదులు సూచించారు.ముందుగా పొదిలి ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అతిగా మద్యం సేవించి,బైక్ సైలెన్సర్లు తీసి భారీగా శబ్దం చేస్తు బైక్ లు నడపవద్దని, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికంటే మించి ఉండకూడదని హెచ్చరించారు.రోడ్లపై కేకులు కోయడం, పెద్ద శబ్దంతో ఇతురులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం సహించమన్నారు. ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటిస్తు ప్రజలు సహకరించాలని అలా కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 31 నుంచి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామ ప్రజలు సంతోషంగా కొత్త సంవత్సరం గడపాలని కోరారు.

